GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : సోమవారం- జనవరి 29-2024 పేజీలు : 3

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే..

టి మీడియా, జనవరి 28, హైదరాబాద్: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ భేటీ అయ్యారు. సుమారు అరగంట నుంచి సీఎంతో ప్రకాశ్ గౌడ్ చర్చిస్తున్నారు. ఇటీవలే ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రేవంత్ను కలిశారు. అయితే ప్రజా సమస్యలు వివరించేందుకే సీఎంతో సమావేశం అయ్యామని ఆ తర్వాత వారు వివరణ ఇచ్చారు.

మెడికల్ కాలేజీ భవనాల స్కామ్

- రూ. 1000 కోట్లు పై మాటే
- రేవంత్ సర్కార్ విచారణ..?

టి మీడియా, జనవరి 28, ప్రత్యేక ప్రతినిది : గత సర్కారు హయాంలో ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణాల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరా తీస్తున్నది. అందులో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణాలపై ఫోకస్ పెట్టింది. అయితే ఈ కన్ స్ట్రక్షన్స్‌లో పెద్ద ఎత్తున కరప్షన్ జరిగినట్లు ఆధారాలు లభించాయని విశ్వసనీయంగా తెలిసింది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన కొందరు పెద్దలు.. అంచనాల తయారీలోనే అక్రమాలకు తెరలేపి, తామనుకున్న నిర్మాణ సంస్థలకు అనుకూలంగా ఉండే విధంగా టెండర్ నిబంధనలు రూపొందించినట్లు ప్రస్తుత ప్రభుత్వ వర్గాలు అనుమానిస్తున్నాయి.

17 కాలేజీల భవనాల నిర్మాణాల్లో

గత ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీల నిర్మాణ పనులను ఆర్ అండ్ బీ శాఖకు అప్పగించింది. ఇందుకోసం రూ. 3,062 కోట్లు కేటాయించింది. ఈ నిర్మాణాల్లో భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయనే ఫిర్యాదులు వస్తుండటంతో అంతర్గత విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. ఏ పనుల్లో, ఎంత అవినీతి జరిగిందనే వివరాలు సేకరిస్తున్న సమయంలో విస్తుగొల్పే అంశాలు బహిర్గతమైనట్టు తెలిసింది. కేటాయించిన నిధుల్లో మూడోవంతు అంటే దాదాపు రూ. 1000 కోట్ల అవినీతి జరిగినట్టు విశ్వసనీయ వర్గాలు ధ్రువీకరించాయి.

పూర్తి స్థాయి విచారణ జరిపిస్తే, అసలు విషయం బయటికి వస్తుందని అభిప్రాయపడ్డాయి. మహబూబ్ నగర్, సిద్దిపేట్, నల్లగొండ, సూర్యాపేట మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయి. మంచిర్యాల, రామగుండం, జగిత్యాల, వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, భూపాలపల్లి, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, సిరిసిల్ల, వికారాబాద్, జనగాం జిల్లాలకు చెందిన బిల్డింగ్స్ పనులు ఇంకా కొనసాగుతున్నాయి.

అంచనాల తయారీలోనే అక్రమాలు

ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే నిర్మాణాల్లో ఏ పనులకు ఎంత ఖర్చవుతుందో లెక్కలు ఉంటాయి. వాటినే షెడ్యూలు స్టాండర్డ్ రేట్స్ (ఎస్ఎస్ఆర్) అంటారు. ఆ లెక్కల ప్రకారమే నిర్మాణ సంస్థ పనులు చేయాలి. కానీ మెడికల్ కాలేజీల నిర్మాణాల అంచనాలు తయారు చేసే సమయంలోనే అక్రమాలకు తెర లేపినట్టు గుర్తించారు. అంచనాల్లో నాన్ ఎస్ఎస్ఆర్ ఐటమ్స్ ఏర్పాటు చేశారు. దీంతో పెద్ద ఎత్తున అంచనాలు పెరిగి, ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగిందని ఆధారాలు సేకరించారు.

నచ్చిన కంపెనీలకు అనుకూలంగా..

నిర్మాణ పనులు ఏ కాంట్రాక్టు సంస్థకు ఇవ్వాలో ముందుగానే డిసైడ్ చేసినట్టు అప్పట్లోనే విమర్శలు వచ్చాయి. ఆ కంపెనీకి మాత్రమే కాంట్రాక్టు పనులు దక్కే విధంగా నిబంధనలు తయారు చేసినట్టు అధికార వర్గాల్లో టాక్ ఉంది. అందులో భాగంగానే ప్రభుత్వ పనుల్లో నాన్ ఎస్ఎస్ఆర్ ఐటమ్స్‌తో పనులు చేసిన అనుభవం తప్పనిసరి చేస్తూ షరుతులు విధించారు. దీంతో ఇతర కాంట్రాక్టు సంస్థలకు కనీసం టెండర్ వేసే అర్హత కూడా లేకుండా పోయింది. చివరికి తమకు నచ్చిన నిర్మాణ సంస్థ టెండర్ వేయడం, వారికే పనులు దక్కడం అంత రూల్స్ ప్రకారం జరిగిపోయింది.

కార్పొరేషన్ చేపట్టిన పనుల్లో ఆదా..

మెడికల్ డిపార్ట్ మెంట్‌లో జరిగే సివిల్ వర్క్స్ పనులను మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు అప్పగిస్తుంటారు. కానీ 17 మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు కార్పొరేషన్‌కు ఇవ్వకుండా ఆర్ అండ్ బీకి అప్పగించారు. ఆర్ అండ్ బీ ఆధ్వర్యంలో జరిగిన పనుల్లో నిర్మాణ సంస్థలు 3 నుంచి 4 శాతం అదనంగా టెండర్లు వేశాయి. అదే సమయంలో మెడికల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ ఆస్పత్రులు, టీచింగ్ స్టాఫ్ భవనాల మరమ్మతుల కోసం సుమారు రూ. 3396 కోట్ల పనులు జరిగాయి. ఈ పనుల కోసం ఎస్ఎస్ఆర్ ఐటమ్స్ మేరకు టెండర్లు పిలిచారు. ఈ టెండర్లలో పాల్గొన్న సంస్థలు నిర్ధారించిన అంచనా మొత్తం కంటే సుమారు -3.5 శాతం కోట్ చేశాయి. దీంతో ప్రభుత్వానికి సుమారు రూ. 115 కోట్లు ఆదా అయినట్టు తెలిసింది.

గణపతి రెడ్డి పాత్రపై ఆరా..?

ఆర్ అండ్ బీ ఈఎన్సీ ఐ. గణపతి రెడ్డి ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఆయన ఏడేండ్ల క్రితమే రిటైర్ అయ్యారు. అయినా ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నారు. అయితే ఆర్ అండ్ బీ చేపట్టిన పనుల్లో ఆయన పాత్ర ఎంత మేరకు ఉందనే కోణంలో ప్రభుత్వం ఆరా తీస్తున్నట్టు తెలిసింది. అంచనాల తయారీలో ఆయన పాత్ర ఏమిటి..? ఎవరి సూచనల మేరకు టెండర్ నిబంధనలు తయారు చేశారు? అప్పటి ప్రభుత్వ పెద్దల పాత్ర ఏ మేరకు ఉంది? అనే కోణంలో వివరాలు సేకరిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

రేవంత్‌కు సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష

ఎమ్మెల్యే హరీశ్‌రావు

టీ మీడియా, జనవరి 28, మెదక్ :

రేవంత్ రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పదవి వస్తే బాధ్యత పెరగాలి.. కానీ ఆ పదవిని రేవంత్ కించపరిచేలా వ్యవహరిస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. జ్వరం వచ్చినా మెదక్ మీటింగ్ కదా అని ఓపిక చేసుకుని వచ్చానని ఆయన పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో 6 చోట్ల మనమే గెలిచాం. స్వల్పఓట్ల తేడాతోనే పద్మమ్మ ఓడిపోయిందని తెలిపారు. ఏది జరిగినా మన మంచికే. ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు అర్థమైంది. బడ్జెట్ లేదని తెలిసినా కాంగ్రెస్ ప్రజలను ఆశపెట్టి మోసం చేసింది. కర్నాటకలో 5 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 8 నెలలు దాటినా ఆ హామీలను అమలు చేయలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ గెలిచే సరిస్థితి లేదని అక్కడి ప్రజలు చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

సుప్రీంకోర్టు వజ్రోత్సవాలను ప్రారంభించిన ప్రధాని మోడీ

టీ మీడియా, జనవరి 28, న్యూఢిల్లీ :

సుప్రీంకోర్టు వజ్రోత్సవాలను ప్రధాని మోడీ ఆదివారం ప్రారంభించారు. 75వ వసంతంలోకి అడుగు పెట్టింది. 1950 జనవరి 28న ప్రారంభమైన దేశ సర్వోన్నత న్యాయస్థానం నేడు 75వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ వజ్రోత్సవేడుకలను ప్రారంభిస్తూ.. సుప్రీంకోర్టు కొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. దీంతో దేశ పౌరులకు ఉచితంగా డిజిటల్ ఫార్మాట్‌లో సుప్రీం కోర్టు నివేదికలు, తీర్పులు అందుబాటులోకి రానున్నాయి. డిజిటల్ సుప్రీం కోర్టు నివేదికలు (డీజీ ఎస్‌సీఆర్), డిజిటల్ కోర్టులు 2.0, అనంతరం 1950 నుంచి ఉన్న సుప్రీం కోర్టు నివేదికలు, 519 వాల్యూమ్స్ నివేదికలు, 36,308 కేసుల తీర్పులు డిజిటల్ ఫార్మాట్‌లో అందుబాటులో ఉండనున్నాయి. ఏడు దశాబ్దాల్లో సుప్రీంకోర్టు ఎన్నో చారిత్రాత్మక తీర్పులనిచ్చిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. కోర్టుల డిజిటలైజేషన్ గొప్ప ముందడుగు అని, దేశ పౌరుల హక్కులను కాపాడటంలో సుప్రీంకోర్టుది కీలక పాత్ర అని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు సామాజిక న్యాయానికి సుప్రీంకోర్టు నిరంతరం కృషి చేసిందని అన్నారు. 1950 జనవరి 28 ఉదయం 9.45 గంటలకు పార్లమెంటు భవనంలోని ఛాంబర్ ఆఫ్ ప్రిన్సెస్‌లో న్యాయమూర్తులు తొలిసారి సమావేశమవడంతోనే సుప్రీంకోర్టు అధికారికంగా ప్రారంభమైంది. ప్రారంభంలో 8గా ఉన్న జడ్జీల సంఖ్య ప్రస్తుతం 34కు చేరింది.

రేషన్ కార్డుల ఈ-కేవైసీ గడువు పొడిగింపు

టీ మీడియా, జనవరి 28, హైదరాబాద్:

రేషన్ కార్డుల ఈ-కేవైసీ గడువును కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. మరో మూడు రోజుల్లో ప్రస్తుత గడువు ముగియనుంది. అయితే తెలంగాణ సహా చాలా రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొత్తం పూర్తికాలేదు. దీంతో రేషన్ కార్డులను ఆధార్ సంఖ్యతో అనుసంధానించే గడువును ఫిబ్రవరి నెలాఖరు వరకు కేంద్ర ప్రభుత్వం పెంచింది. రాష్ట్రంలో ఈ ప్రక్రియ 75.76 శాతం పూర్తయింది. ఫిబ్రవరి నెలాఖరుకల్లా 100 శాతం పూర్తి చేయాలని పౌర సరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌ను ఆదేశించారు. కాగా, రాష్ట్రం వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో కేవైసీ గడువును మరోసారి పొడిగించింది. లేదని అధికారులు గతంలో ప్రకటించారు. అయితే కేంద్ర ప్రభుత్వమే చివరి తేదీని పొడిగించడంతో కొత్త రేషన్ కార్డులపై కాంగ్రెస్ సర్కార్ ఏ నిర్ణయం తీసుకుంటుందనే విషయం తెలియాల్సి ఉంది.

రాజశేఖర్‌రెడ్డికి జగన్ వారసుడు ఎలా అవుతారు

పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

టీ మీడియా, జనవరి 28, అమరావతి :

ప్రజలకిచ్చిన హామీలు, తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన పనులు పూర్తి చేయలేని జగన్ వారసుడు ఎలా అవుతారని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఆదివారం తిరుపతిలో నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో ఆమె మాట్లాడారు. హంద్రీనీవా ప్రాజెక్టు ను వైఎస్ఆర్ 90 శాతం పూర్తి చేయగా మిగిలిన 10 శాతం పూర్తి చేయడానికి, గాలేరు-నగరి మిగిలిన 50 శాతం పనులు పూర్తి చేయడానికి జగనన్నకు సాధ్యం కాలేదని విమర్శించారు. ప్రజలకిచ్చిన ప్రతి మాట తప్పిన జగన్ ఏం జవాబు చెబుతారని ప్రశ్నించారు. వైఎస్సార్, జగనన్న పాలనకు ఆకాశం, పాతాళానికి ఉన్న తేడా ఉందని ఆరోపించారు. ' వైసీపీ, జగనన్న కోసం ఎంతో కష్టపడ్డ. కనీసం కృతజ్ఞత లేకుండా వ్యక్తిగత జీవితంపై దాడి చేస్తున్నారని పేర్కొన్నారు. నా పుట్టింటికి వచ్చి రాజకీయం చేస్తున్నా. ఎంతటి త్యాగానికైనా పోరాటానికైనా సిద్ధమేనని ప్రకటించారు. టీడీపీ, జనసేన, వైసీపీలకు ఓటేస్తే బీజేపీకి వేసినట్టేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా కాదు. సైన్యంలా మారి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి ఇచ్చిన హామీలు మరిచి కేడీగా మారారని దుయ్యబట్టారు. మోదీకి, బీజేపీకి మద్దతు ఇస్తున్న జగన్ కూడా కేడీనేనని షర్మిల విమర్శించారు

పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల పాలనకు సర్వంసిద్ధం

- 31తో పదవి కాలం ముగింపు
- పార్లమెంట్ ఎన్నికల అనంతరం నోటిఫికేషన్ అవకాశం

టి మీడియా, జనవరి 28,హైదరాబాద్:

ఈ నెల 31తో సర్పంచ్‌ల పదవీకాలం పూర్తికానున్న నేపథ్యంలో పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల నియామకానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు కలెక్టర్లు ప్రభుత్వానికి జాబితాలను పంపారు. ఈ నెల 30న అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుత సర్పంచ్‌ల పదవీకాలం ఫిబ్రవరి 1తో ముగియనుండడంతో.. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సుముఖంగా లేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రతినిధులతో కాకుండా ప్రత్యేక అధికారులతో ప్రజా పాలన చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

దాదాపు పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయ తీలకు ప్రత్యేక అధికారులు రానున్నారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల పంచాయతీ అధికారులు, పంచాయ తీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్లు, గ్రామీణ నీటి సరఫరా విభాగం,మిషన్ భగీరథ,అసిస్టెంట్ ఇంజనీర్లు, సమగ్ర శిశు అభివృద్ధి సేవల ఐసీడీఎస్, సూపర్‌వైజర్లు తోపాటు.. మండల విద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అధికారులు, ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు, ఉద్యానవనశాఖ అధికారులు, పంచాయతీల్లో సబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మండల పరిషత్ సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, టైపిస్టులు, గెజిటెడ్ హెడ్మాస్టర్లు, హెడ్మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్లను నియమిస్తారు. కాగా.. ఆయా మండలం లోని పంచాయతీల సంఖ్యను బట్టి ఇతర శాఖల అధికారుల సేవలను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం మండలాలు చిన్నవి కావడంతో ఇతర శాఖల అధికారుల సేవలు తక్కువ సంఖ్యలోనే అవసరమని భావిస్తు న్నారు. రాష్ట్రంలో మొత్తం 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నందున వీటికి అవసరమైన నియామకాలు చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్లు నిర్ణీత నమూనాలో జాబితాలను రూపొందించారు. ప్రతి అధికారి హోదా ఒక గ్రామానికి ప్రత్యేక అధికారి. సెల్ ఫోన్ నంబర్, వారు నిర్వహించే విభాగం సమాచారం. 12 వేల మందికి పైగా అధికారులు, సిబ్బంది అవసరమని, ప్రస్తుతం దీర్ఘకాలిక సెలవులో ఉన్నవారు వెంటనే విధుల్లో చేరాలని కలెక్టర్లకు సూచించారు. ప్రత్యేక అధికారుల నియామకానికి సంబంధించి ప్రభుత్వం ఈ నెల 29న ఉత్తర్వులు జారీ చేయనున్నారు.

జగన్ అభిమన్యుడుకాదు.. భస్మాసురుడే

టీడీపీ అధినేత చంద్రబాబు

టీ మీడియా, జనవరి 28, అమరావతి : ఏపీలో తనను తాను అభిమన్యుడు కాదు, అర్జునుడినని చెప్పుకుంటున్న సీఎం వైఎస్ జగన్ భస్మాసురుడని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఆదివారం నెల్లూరులో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ' రా.. కదలి రా' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగంలో ఏపీ 24శాతంతో అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. రైతు ఆత్మహత్యలో రాష్ట్రం అగ్రభాగాన ఉండడం విచారకరమని అన్నారు. మద్యం పేరుతో పేదల రక్తాన్ని తాగే వ్యక్తి జగన్‌కు, వైసీపీ రివర్స్ పాలనకు ప్రజలు రివర్స్ గిప్టు ఇచ్చే రోజులు దగ్గరల్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ బాధితులేనని, వారే మాకు స్టార్ క్యాంపెయినర్లని తెలిపారు. పేదరికం లేని సమాజం ఎన్టీఆర్ కల అని, ఆ కలను నిజం చేయటం తన బాధ్యతని, పేదలను ఆర్థికంగా ఉన్నత స్థానంలోకి తీసుకు వస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అమరరాజా తరలిపోయింది..గల్లా జయదేవ్ రాజకీయాల నుంచి పారిపోయేలా బెదిరించాడని, అమరరాజా బ్యాటరీ ఇండస్ట్రీని ఇతర రాష్ట్రాలకు తరలిచించే పరిస్థితికి తీసుకు వచ్చారని ఆరోపించారు. రైతులకు తీరని కష్టాలొచ్చాయని, ధాన్యం కొనుగోళ్లు లేవని, ధాన్యం కొనుగోళ్లకూ కమీషన్లు వసూలు చేస్తున్నారని, అప్పుల బాధ పెరిగిందని, కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారని, అందుకే టీడీపీ జనసేన అధికారంలోకి రాగానే రైతులకు రుణాలు మాఫీ చేస్తామని, ఆక్వారంగాన్ని ఆదుకుంటామని, రూపాయన్నరకే కరెంటు సరఫరా చేస్తామని, 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని, ఉద్యోగం వచ్చే వరకూ నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు భృతిని చెల్లిస్తామని చంద్రబాబు ప్రకటించారు. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, నారాయణ, స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.

అమ్మను వదిలేశారు..

కోట్ల ఆస్తి పెంపుడు జంతువుల పేరున బదిలీ

టి మీడియా, జనవరి 28, చైనా :

తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లల కోసం ఆస్తులు కూడబెడతారు. కానీ ఆ పిల్లలు ఎదిగి తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తారు. ముఖ్యంగా ముసలి తనంలో తమ తల్లిదండ్రుల మంచి-చెడు చూడాల్సిన పిల్లలు వారిని లక్ష్యపెట్టరు. ఈ తరహాలోనే చాలామంది ముసలివారు వృద్ధాశ్రమాల్లోనే ఉంటున్నారు. మరికొందరిని వారి పిల్లలే స్వయంగా రోడ్లపై దిక్కులేనివారిగా వదిలేసిన ఘటనలూ చూశాం విన్నాం. అయితే చైనాలోని ఓ వృద్ధురాలు తన కోట్ల ఆస్తిని తన పెంపుడు కుక్కలకు, పిల్లులకు రాసిచ్చింది.. ఆ వృద్ధురాలికి ముగ్గురు పిల్లలున్నారు..!

పూర్తి వివరాల్లోకెళితే చైనాలోని షాంఘైకి చెందిన ఓ వృద్ధురాలికి ముగ్గురు పిల్లలున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం ఆ బామ్మ తన మొదటి వీలునామా రాసింది. అందులో ఆమె తన ఆస్తి మొత్తాన్ని తన ముగ్గురు పిల్లలకు పంచింది. అయితే ఆ ముగ్గురు పిల్లలు తల్లిని పట్టించుకోవడం మానేశారు. ఆమె అనారోగ్యంతో ఉన్నప్పుడు కనీసం చూడటానికి కూడా రాలేదు. కనీసం తమ తల్లి సంరక్షణ ఏర్పాట్లు కూడా చేయలేదు. ఆ బామ్మకు అన్ని వేళల్లో తోడుగా ఉన్నది.. ఆమె పెంపుడు కుక్కలు, పిల్లులే..! అందుకనే తాను తన సంపదనంతా తనతో ఎప్పుడూ ఉండే జంతువులకే ఇచ్చేయాలని నిర్ణయించుకుంది. ఆ బామ్మ తన పెంపుడు పిల్లలు, కుక్కల పేరుతో తన ఆస్తిని 2.8 మిలియన్ డాలర్లు అంటే మన దేశ కరెన్సీలో 23 కోట్లకు పైగా రూపాయలను రాసి ఇచ్చింది. ఇలా చేయడానికి కారణం కూడా చెప్పింది ఆ బామ్మ.. ఇవి ఎల్లప్పుడూ తనతో ఉంటాయని తెలిపింది. తన యావదాస్తిని పెంపుడు జంతువుల పేరున బదిలీ చేసింది. జంతువుల సంరక్షణను వెటర్నటి క్లినిక్‌కు అప్పగించింది వీలునామాను మార్చేటప్పుడు బామ్మ తగినన్ని జాగ్రత్తలు తీసుకుంది. ముందుగా లాయర్ ని సంప్రదించింది. అనంతరం వీలునామా రాస్తూ.. తాను మరణించిన తర్వాత, తన డబ్బు మొత్తాన్ని తన పెంపుడు జంతువులకు, ఆ జంతువుల పిల్లల సంరక్షణకు ఉపయోగించాలని రాసింది. చైనీస్ చట్టం ప్రకారం పెంపుడు జంతువులకు ఆస్తిని ఇవ్వడంపై ఎలాంటి ఆంక్షలు, నిషేధం లేదు. అయినప్పటికీ ముందు జాగ్రత్తగా మహిళ న్యాయవాదిని సంప్రదించి పక్కాగా ప్లాన్ తో తన ఆస్తిని కుక్కలకు బదలాయించింది. తన ఆస్తికి వారసత్వంగా వెటర్నరీ క్లినిక్‌ని ఎంచుకుంది. తనకు ఇష్టమైన తన పెంపుడు జంతువుల సంరక్షణను ఆ వెటర్నటీ క్లినిక్‌కి అప్పగించింది. ప్రస్తుతం ఈ వఅద్ధ మహిళ కథ చైనాలోని మిలియన్ల మంది ప్రజల హఅదయాలను కదిలించింది

వీధి కుక్కలు,కోతుల స్వైర విహారం

- బెంబేలెత్తిపోతున్న ప్రజలు

టీ మీడియా, జనవరి 28, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో వీధి కుక్కలు, కోతుల స్వైర విహారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఏ రోడ్డులో చూసిన వీధి కుక్కలు, కోతులు గుంపులు గుంపులుగా దర్శనమిస్తున్నాయి. వీధి కుక్కలు రాత్రిపూట ద్విచక్ర వాహనదారుల వెంటపడి మరీ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. రాత్రి సమయాలలో వీటి ఆగడాలకు హద్దు, ఆదుపు లేకుండా పోతున్నాయన్నారు. అత్యవసర పనులపై బయటకు రావాలంటే భయాందోళనకు గురి కావలసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోతుల సంచారం రోజురోజుకు పెరిగిపోతుందని, రోజురోజుకు వీటితో స్థానికులకు సమస్యలు ఎక్కువైపోతున్నాయని, కోతుల బెడద వల్ల ఇంటి నుంచి బయటకు రావాలంటేనే భయమేస్తుందని స్థానికులు వాపోతున్నారు. గతంలో కోతులు పలువురిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యి ఆసుపత్రి పాలయ్యారు. కోతులు ఇంటి పరిసరాల వద్ద తిష్టవేసి ఇంట్లోని సరుకులు చిందరవందరగా పడేసి తీసుకొని వెళుతున్నాయని, ఆ సమయంలో తరమడానికి ప్రయత్నిస్తే, వారి మీద దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉచిత వైద్య శిబిరం

టీ మీడియా, జనవరి 28, మహానంది:

మహానంది మండలం తిమ్మాపురంలోని అంకాల పరమేశ్వరి దేవాలయం ఆవరణలో కిడ్నీ సంబంధిత రోగాలకు ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. రోగులకు మూత్ర సంబంధిత, కిడ్నీలో రాళ్లు, వాటిని నివారించుకుని విధానాలను విపులీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామీణ వైద్యులు బాలు, నంది పల్లె గ్రామీణ వైద్యులు రాజు పి ఆర్ ఓ సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

టీ మీడియా, జనవరి 28, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది.1997-1998 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత కలిసి ఆనాటి జ్ఞాపకాలన్నీ గుర్తు చేసుకున్నారు.చదువుకున్న స్నేహితులతో కలిసి ఆనందోత్సాహాలతో గడిపారు.వారి స్నేహితుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆనందంగా పూర్వ విద్యార్థులందరూ హాజరై తోటి స్నేహితులతో,అనుభవాలను పంచుకున్నారు.విద్యార్థి దశలో తెలిసి తెలియని వయసులో చేసిన అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపకాలు అని అన్నారు.మనుషులు దూరమైన మమతలు కలిసి ఉంటాయన్నారు.అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి సహపంక్తి భోజనం చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ గెట్ టూ గెదర్ కి బద్రి సంతోష్ కుమార్ అధ్యక్షత వహించాడు.

షుగర్ వ్యాధితో భాధ పడుతున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే

టీ మీడియా, జనవరి 28, దమ్మపేట :

దమ్మపేట మండలం మల్కారం గ్రామపంచాయతీలోని తాళ్లమడ గ్రామంలో షుగర్ వ్యాధితో బాధపడుతున్న పోడియం కృష్ణ అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పరామర్శించి మెరుగైన వైద్యం కొరకు పాల్వంచ హాస్పిటల్కు వెళ్ళమని సూచించారు. వైద్యం నిమిత్తం అయ్యే ఖర్చు కొరకు ఎమ్మెల్యే సంప్రదించమని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఏసుమని మల్కారం ఎంపీటీసీ నాయుడు శ్రీను గోపి శాస్త్రి శ్రీరాముల ప్రసాద్ తిరువీధుల జేమ్స్ నాగేంద్ర కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎంపీ నిధుల నుంచి సిసి రోడ్ నిర్మాణ పనులు

టి మీడియా, జనవరి 28, హుజూర్ నగర్ :

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమకుమార్ రెడ్డి పార్లమెంటు నిధుల నుండి నాలుగో వార్డ్ లో మానస సరోవరం అపార్ట్మెంట్ వద్ద సిసి రోడ్డుకు 5లక్షలు నిధులు మంజూరు కాగా అట్టి నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డుని ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు స్థానిక కౌన్సిలర్, అపార్ట్మెంట్ సభ్యులతో కలిసి సిమెంటు రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా, అభివృద్ధి ధ్యేయంగా పట్టణంలో అభివృద్ధి పనులు జరిగేలా కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, అపార్ట్మెంట్ సభ్యులు కొత్తపల్లి శివరామరాజు, బోనాల సాగర్, దాస శ్రీనివాసరావు, చల్ల వీరయ్య, కొండా రమేష్, గంజి శివ తదితరులు పాల్గొన్నారు.

నిలువ నీడలేని కుటుంబానికి అండగా ఉంటాం

- రేకులు, ఇనుప పైపులు, 30 వేలు నగదు సహాయం

టీ మీడియా, జనవరి 28, చింతూరు :

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామం లో గత మూడు సంవత్సరాల క్రితం మిరియాల. పార్వతి నివాసగృహం(పూరి ఇల్లు) కాలిపోవడంతో వారి కుటుంబం రోడ్డున పడ్డది, ఆ కుటుంబ సభ్యులు రెవెన్యూ అధికారులకు తెలియపరిచిన కానీ నేటి వరకు ఎటువంటి సహాయ సహకారాలు అందలేదని, ఆ కుటుంబ పరిస్థితి గమనించిన చింతూరు డివిజన్ ప్రజాశక్తి రిపోర్టర్ గా పనిచేస్తున్న షాజహాన్, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్. జమాల్ ఖాన్ కు తెలియజేయగా ఆదివారం నెల్లిపాక గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మిర్యాల పార్వతి కుటుంబీకులకు ఇంటిని నిర్మాణ బునిమిత్తం రేకులు, పైపులు, 30 వేల రూపాయల నగదు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆ కుటుంబ సభ్యులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్. ఇంచర్జ్ సుబహాని రుణపడి ఉంటామని అన్నారు.

భారత సేవా రత్న అవార్డు అందుకున్న చిడెం సాయి ప్రకాష్

టీ మీడియా, జనవరి 28, ములుగు బ్యూరో :

ములుగు జిల్లా మారుమూల ప్రాంతామైన వెంకటాపురం మండలం చెందిన పక్తి చేయూత ఫౌండేషన్ ద్వారా పుట్టిన ఉరుకి ఏదో చేయాలన్న తపనతో ప్రజలకూ మంచి చేయాలనీ ఉద్దేశంతో తన చేయూత ఫౌండేషన్ ద్వార అనేక మందికి సహాయాం చేస్తూ చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నీ స్థాపించి అతి కొద్దకాలంలోనే అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆదరణ పొంది తన సేవలు జిల్లాలు దాటి ఏంతో మందికి సహాయపడ్డారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్నా సేవలను గుర్తించి తాసుబెల్లి ఫౌండేషన్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాలుగు రాష్ట్రాల నుండి గౌరవ భారత సేవా రత్న అవార్డు గ్రహీతగా ఎంపిక చేసి సత్కరించి అవార్డు ఇచ్చి సన్మానించారు. తాసుబెల్లి ఫౌండేషన్ వారు ఆదివారం రోజున ఆంధ్రప్రదేశ్, వైజాగ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అవార్డు గ్రహీతలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒరిస్సా, రాష్ట్రాల నుండి ఎంపికైన వారిలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ కూడా ఉన్నారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండేషన్ నుగూరు వెంకటాపురం ములుగు జిల్లా కు గౌరవ భారత రత్న సేవ అవార్డు తనకు రావడం వెంకటాపురం కు వచినదిగా భావిస్తున్నాని సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ అన్నారు. దీనికి సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.

ధాన్యం రైతుకు పు(పె)ట్టెడు కష్టాలు

- నిర్ణయించిన ధరలో మిల్లర్ల కోత
- ఆన్‌లైన్లో దూర ప్రాంతకేటాయింపులు
- రవాణాకు కిరాయిల మోత

టి మీడియా, జనవరి 28,కృష్ణా ప్రతినిధి :

కృష్ణా జిల్లా ఘంటసాల మండలం చిట్టూర్పుకు చెందిన మల్లుపెద్ది నారాయణ తన ఆరు ఎకరాల్లో పండించిన ధాన్యాన్ని స్థానిక రైతు భరోసా కేంద్రానికి తీసుకెళ్లారు. ఈ ధాన్యంలో నూక శాతం ఎక్కువ వస్తోందనే కారణంతో ఆర్‌బికెలో 75 కిలోల బస్తాకు రూ.1,600 ధర నిర్ణయించారు. ఆన్‌లైన్లో పేర్కొన్న విధంగా ఈ ధాన్యాన్ని మూడు రైస్ మిల్లులకు ఆ రైతు తరలించాల్సి వచ్చింది. స్థానికంగా ఉన్న రైస్ మిల్లు, చల్లపల్లి మండలం మాజేరు రైస్ మిల్లుల వారు ఆర్‌బికెలో నిర్ణయించిన ధరకే ధాన్యం కొనుగోలు చేశారు. పాగోలు పద్మజా మోడరన్ రైస్ మిల్లు వారు మాత్రం బస్తాకు రూ.1,350 మాత్రమే చెల్లిస్తామని రైతుకు చెప్పారు. మిల్లులో ధర తగ్గించిన విషయాన్ని ఆర్‌బికె ట్రక్ షీట్‌లో నమోదు చేయాలని రైతు పట్టుబట్టినా మిల్లరు అంగీకరించలేదు. దీంతో, చివరకు రూ.1400కు మించి ఇచ్చేది లేదని మిల్లరు తేల్చి చెప్పారు. దీంతో, ఆర్‌బికెల్లో నిర్ణయించిన ధర కన్నా బస్తాకు రూ.200 తక్కువకు రైతు అమ్ముకోవాల్సి వచ్చింది. ఈ మిల్లులో అమ్మిన 60 బస్తాలకు సంబంధించి రూ.12 వేలు ఆయన నష్టపోయారు. ఈ ఒక్క రైతుదే కాదు%్రా% జిల్లాలోని పలువురి రైతుల పరిస్థితి ఈ విధంగానే ఉంది. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కావడం లేదని, మిల్లర్లు అడిగిన ధరకే అమ్ముకోవాల్సి వస్తోందని రైతులు వాపోయారు.ధాన్యం అమ్మకాల్లో రైతులకు పు(పె)ట్టెడు కష్టాలు ఎదురవుతున్నాయి. రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్‌బికెల్లో) నిర్ణయించిన ధరల్లోనూ రైస్ మిల్లర్లు భారీగా కోతపెడుతున్నారు. ఆన్‌లైన్‌లో చూపిన విధంగా ధాన్యం దూర ప్రాంత మిల్లులకు తరలించాల్సి రావడంతో అదనపు కిరాయిల భారం రైతులు, కౌలు రైతులపై పడుతోంది. మరోపక్క ధాన్యం నింపడానికి అవసరమైన సంచులు రైతులకు సకాలంలో అందడం లేదు. గత ఖరీఫ్ సీజపన్లో రాష్ట్రంలోనే అత్యధికంగా కృష్ణా జిల్లాలో 3.54 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. పంట దిగుబడులు చేతికి వచ్చే సమయంలో వచ్చిన మిచౌంగ్ తుపాను రైతులను నిలువునా ముంచింది. దీని ప్రభావంతో జిల్లాలోని 1,55,766 ఎకరాల్లో వరి పంట తడిసిపోయింది. తడిసి రంగు మారిన ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం నిబంధనల్లో ఎటువంటి సడలింపూ ఇవ్వలేదు. పైగా, ఆర్‌బికెల్లో నిర్ణయించిన ధరకే మిల్లర్లు కొంటారని ప్రభుత్వ అధికారులు చెబుతున్న మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. 'ఎ' గ్రేడ్ ధాన్యానికి 75 కిలోల బస్తాకు కనీస మద్దతు ధర రూ.1,653 చెల్లించాల్సి ఉంది. ధాన్యం నాణ్యతా ప్రమాణాలు ప్రామాణికంగా ఆర్‌బికెల్లో ధర నిర్ణయిస్తున్నారు. ఆ ధర కూడా కొన్ని మిల్లుల్లో రైతులకు దక్కడం లేదు.

రవాణా కష్టాలు !

గతంలో ఆఫ్‌లైన్‌లో ధాన్యం రవాణాకు అవకాశం ఉంది. తమకు సమీపంలోని మిల్లులకు రైతులు ధాన్యాన్ని రవాణా చేశారు. కిరాయిల భారం తగ్గించుకున్నారు. సంక్రాంతి పండగ తర్వాత ఆన్‌లైన్‌కు మార్చారు. దీంతో, అత్యధికంగా 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న రైస్ మిల్లులకూ రైతులు ధాన్యం తరలించాల్సి వస్తోంది. 90 సెంట్లు భూమి ఉన్న జంధ్యాల సుబ్రమణ్యానికి 49 సారలు (40 కిలోలు ఒక సార) దిగుబడి వచ్చింది. ఈ ధాన్యాన్ని 13 కిలోమీటర్ల దూరంలోని రైస్ మిల్లుకు తరలించాల్సి వచ్చింది. ట్రాక్టర్‌లో మిల్లుకు తరలించిన తర్వాత ఆన్‌లైన్ సమస్యలు ఏర్పడ్డాయి. దిగుమతికి 36 గంటలు ఆలస్యమైంది. రూ.3,700 ట్రాక్టర్ కిరాయి చెల్లించాల్సి వచ్చింది. ఒక్కో సారకు రూ.75 చొప్పున కిరాయి పడింది. ప్రభుత్వం సారకు రూ.10 చొప్పున 29 సారలకు రూ.250 మాత్రమే రైతుకు చెల్లిస్తుంది. మిగిలిన రూ.3,450 రైతు చెల్లించాల్సి వచ్చింది. ఘంటసాల మండలంలోని రైతులకు 35 కిలోమీటర్ల దూరంలోని కోడూరు, మచిలీపట్నం రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాల్సి వస్తోంది. చల్లపల్లి-కోడూరు రోడ్లు అధ్వాసంగా ఉండడంతో ధాన్యం రవాణాకు వాహన యజమానులు అదనపు కిరాయిలు తీసుకుంటున్నారు. ఐదు టన్నుల ట్రక్కుకు రూ.6 వేలు రైతులు చెల్లించాల్సి వస్తోంది.

తమిళనాడులో ఘోర ప్రమాదం..

- ఆరుగురు మృతి

టీ మీడియా, జనవరి 28, చెన్నై :

తమిళనాడులో ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సింగిలిపట్టి %--% పున్నయపురం మధ్య జరిగిన ఈ ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సిమెంట్ బస్తాల లోడ్‌తో వెళ్తున్న ట్రక్కును కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రమాదం ఆదివారం తెల్లవారుజామున 3:30 గంటలకు చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కారు డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తిరునేల్‌వేలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బీహార్ ప్రజలకు నితీశ్ క్షమాపణ చెప్పాలి

- అసదుద్దీన్ ఓవైసీ డిమాండ్

టీ మీడియా, జనవరి 28, హైదరాబాద్ :

జేడీయూ అధినేత నితీశ్ కుమార్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మండిపడ్డారు. ఆర్జేడీతో తెగదెంపులు చేసుకుని మళ్లీ బీజేపీతో చేతులు కలపడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. ఇలా కూటములు మారుతూ బీహార్ ప్రజలను నితీశ్ తప్పుదోవ పట్టిస్తున్నారని, తక్షణమే బీహారీలకు ఆయన క్షమాపణ చెప్పాలని ఓవైసీ డిమాండ్ చేశారు. బీజేపీ బీ టీమ్ ఓవైసీ అని నిన్నటి వరకు నితీశ్ కుమార్ మాట్లాడారు. ఇప్పుడేమో అదే బీజేపీతో జతకట్టడం నితీశ్‌కు సిగ్గు అనిపిస్తలేదా అని ధ్వజమెత్తారు. నితీశ్ కుమార్ ఎప్పటికైనా మళ్లీ ఎన్డీఏలో చేరుతారని, ఇదే విషయాన్ని తాను ఎప్పట్నుంచో చెబుతున్నానని ఓవైసీ గుర్తు చేశారు. ఈ దేశం మొత్తం తమ చేతుల్లోనే ఉండాలని బీజేపీ అనుకుంటుంది అని ఆయన అన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల కృషి అభినందనీయం

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

టీ మీడియా, జనవరి 28, వనపర్తి బ్యూరో :

భారత తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభమైన చరిత్ర లోనే ప్రఖ్యాతిగాంచిన వనపర్తి కృష్ణ దేవరాయపాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఆదివారం కళాశాల ప్రారంభమైన 1959 సంవత్సరం నుంచి 2024 వరకు ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకప్పుడు ఎంతో వెలుగు వెలిగిన వనపర్తి కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కళాశాల నేడు అవసానదశకు చేరుకోవడం బాధాకరమని, ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత స్థానంలో స్థిరపడ్డారని, తను చదువుకున్న విద్యాలయం పట్ల మక్కువతో ఆ చారిత్రాత్మక కట్టడం పునరుజ్జీవానికి ఉదారంగా విరాళాలు అందించి, ఆర్థికంగా అండదండలు అందించడం అభినందనీయమని సాంకేతిక విద్యను అభ్యసించిన వందలాది మంది విద్యార్థుల మధ్య గడపడం వల్ల నా విద్యార్థి దశ గుర్తుకు వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పవర్ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, పూర్వ విద్యార్థి పి. బీసిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిధులు కళాశాల అభివృద్ధికి సత్వరమే విడుదలయ్యేటట్టు కలెక్టర్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కళాశాలలో 1960 నుంచి 70 వరకు చదివిన పదిమంది కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోజాయింట్ డైరెక్టర్ రఘు, అలుమ్ని ముఖ్యులు హనుమంతరావు, కుమారస్వామి, వెంకటేష్ యాదవ్, దురిశెట్టి మనోహర్, నరేష్,మనోరంజన్, తైలం శంకర్ ప్రసాద్,ప్రిన్సిపల్ చంద్ర శేఖర్, సుమారు 800 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

టీ మీడియా, జనవరి 28, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని కేడిఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులు హనుమంతరావు, కుమారస్వామి, తైలం శంకర్ ప్రసాద్ వారి అధ్యక్షతన ఒక వేడుకలా జరిగింది. వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు కాలేజీ లో చదివిన విద్యార్థులు కళాశాల ఆవరణలో నిర్వహించిన సమ్మేళనానికి పెద్ద సంఖ్య లో హాజరయ్యారు. కాగా, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాలిటెక్నిక్ కాలేజీ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ డైరీని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ కళాశాలలో చదివిన వారు ప్రస్తుతం ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. తన స్నేహితుడు దూరిశెట్టి అనుదీప్ తండ్రి దూరిశెట్టి మనోహర్ కు ఈ కళాశాలతో ఎంతో అనుబంధం ఉందని కలెక్టర్ గుర్తు చేసారు. అదే విధంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో చదవడం వారు అదృష్టంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. వనపర్తి పాలిటెక్నిక్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు విదేశాలలో మంచి హోదాలో స్థిరపడినట్లు తెలిపారు. ఈ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సమ్మేళ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని మా పూర్వపు రోజులు గుర్తుకొచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మల్లు రవికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

టీ మీడియా, జనవరి 28, వనపర్తి బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా ఎంపికై ఆదివారం ప్రమాణ స్వీకారం చేపట్టిన మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి హార్దిక అభినందనలు తెలియజేశారు. ఆదివారం ఢిల్లీ కేంద్రంగా చేపట్టిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరైన ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం తనకు పూర్తిస్థాయిలో సాయ సహకారాలు అందించాలని ఆయనను కోరారు.ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్చం, శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మార్కండేయ స్వామి దేవస్థానం, పద్మశాలి మండల గ్రామ కమిటీ ఎన్నిక

టి మీడియా, జనవరి 28, మేళ్ళ చెరువు :

సూర్యాపేట జిల్లా మేళ్ళ చెరువు మండల, గ్రామ పద్మశాలి, మార్కండేయ దేవస్థానం ఎన్నిక మేళ్ళ చెరువు మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. గుడి కమిటీ అధ్యక్షులుగా సామినేటి రంగారావు, ప్రధాన కార్యదర్శిగా మామిడి కొండలు, ఉపాధ్యక్షులుగా మామిడి గణేష్, అవ్వారు రాజు, జెల్లా నారాయణ, గుంటి ప్రసాద్, కోశాధికారిగా మిట్ట కోలు సాయికుమార్, సహాయ కార్యదర్శులుగా పిల్లలు మరి శ్రీనివాసరావు, చీదిరాల ఎలమంద, కార్యవర్గ సభ్యులుగా ఎలగందుల మధు, దామెర్ల ఆంజనేయులు, చిలుకూరి శివ, గద్దె నరేష్, నక్క వీరస్వామి, తుమ్మ గురుపాదం, గౌరవ సలహాదారులుగా వెంకటప్పయ్య, తుమ్మ శంకరయ్య,ఎలగందుల రమణయ్య, ప్రచార కార్యదర్శులుగా మామిడి వీరలింగం, ఊట్ల చంద్రశేఖర్, చిట్టిప్రోలు పవన్ కుమార్, మామిడి రాజేష్.మండల కమిటీ అధ్యక్షులుగా మిట్టకోలు సాయికుమార్, గౌరవ అధ్యక్షులుగా ఎలగందుల మధు, ఉపాధ్యక్షులుగా దామెర్ల అంజి(బాలాజీ), ఆనందం వీరబాబు, చిలుకూరి శివ, మామిడి నరేష్, ప్రధాన కార్యదర్శిగా పిల్లలమర్రి శ్రీని వాసు, కోశాధికారిగా మామిడి వీరబాబు, సహాయ కార్యదర్శులుగా బింగి కొండయ్య, నక్క ప్రశాంత్, గద్దె నరేష్ ,చిదిరాలి ఎలమంద, గుంటిరామకృష్ణ,కార్యవర్గ సభ్యులుగా నక్క నరసింహారావు, అవ్వారు నరేష్, మామిడి వీరలింగం, ఆనందం సత్యనారాయణ, ఆనందం వీరబాబు గౌరవ సలహాదారులుగా తుమ్మ పుల్లయ్య, చిట్టిప్రోలు సత్యం, మామిడి వెంకటప్పయ్య, తుమ్మ శంకరయ్య, రమణయ్య. మేళ్లచెరువు పద్మశాలి గ్రామ కమిటీ అధ్యక్షులుగా అవ్వారు రాజు, గౌరవ అధ్యక్షులుగా మామిడి నరేష్, ఉపాధ్యక్షులుగా మామిడి వీరలింగం, పెంటి నరసింహారావు,ప్రధాన కార్యదర్శిగా దామెర్ల అంజి (రామారావు) కోశాధికారిగా చిట్టిప్రోలు గోపి, సహాయ కార్యదర్శిగా రాపోలురవి, మామిడి రమేష్, కార్యవర్గ సభ్యులుగా మామిడి నవీన్, వూట్ల చందు, ఆడెపు వెంకట్రావు, చీదిరాక రమేష్, సామిలేటినర్సింహారావు, దామెర్ల వాసు, దామెర్ల శ్రీను,దామెర్ల పెద్ద అంజి, సలహాదారులుగా మామిడి వెంకటప్పయ్య, మామిడి అంకయ్య, తుమ్మ శంకరయ్య, ఎలగందుల రమణయ్య లను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎంపిక మేళ్లచెరువు గ్రామ, మండల పద్మశాలి కుల బంధువుల సమక్షంలో జరిగింది.

ప్రమాదవాశాత్తు కాలువలో జారీపడి బాలుడి మృతి

- పది లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేసిన సర్పంచి నర్సింహా మూర్తి

టీ మీడియా, జనవరి 28, ములుగు బ్యూరో :

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బర్ల గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఒంటి మామిడి గ్రామంలో ఆదివారం విషాదం చోటు చేసుకున్నది. ఏడాదిన్నర వయసు ఉన్న మడకం మన్విత్ అనే బాలుడు ఆడుకుంటూ కాలువ దాటే క్రమంలో నీటిలో ప్రమాదవ శాత్తు పాలెం వాగు ప్రాజెక్టు ప్రధాన కాలువలో జారి పడి మృతి చెందినాడు. ఒంటి మామిడి గ్రామానికి చెందిన శ్యామల రామకృష్ణ, రాధ దంపతులకు మంజిత్ మాన్విత అనే ఇద్దరులు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు మన్విత్ ఉదయం 9 గంటల సమయం లో ఆడుకోవడానికి వెళ్లి అనంత లోకానికి వెళ్ళినాడు. తల్లిదండ్రులు వ్యవసాయ పనిలో నిమగ్నమై ఉండగా తమ కుమారుడు ఆడుకుంటూ అటువైపు కాలువలో పడి మృతి చెందినట్లు సమాచారం. ఇది ప్రభుత్వ హత్య పాలెం వాగు ప్రాజెక్ట్ లో పడి ఇప్పటి వరకు ఆరుగురు ఆదివాసీ బిడ్డలు చనిపోయారని సర్పంచ్ కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. ఇవన్నీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్నట్లు తెలిపారు. శ్యామల మన్విత్ మరణానికి కారణం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. ఒంటిమామిడి గ్రామ ప్రజలు కాలువ అవతల వైపు వెళ్ళడానికి ఒక బ్రిడ్జి కట్టాలని ఎన్నిసార్లు చెప్పిన అధికారులు పట్టించు కోలేదని మండిపడ్డారు. ఇంకా ఎంతమంది చనిపోతే పాలకులకు చలనం వస్తోందో

ఎంపీ నామ అదేశాలతో పలు కుటుంబాలకు పరామర్శ

టి మీడియా, జనవరి 28, ఖమ్మం :

బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ నేతృత్వంలో ఆదివారం రఘునాథ పాలెం మండలం పరికల బోడుతండాలో మృతి చెందిన శతాధిక వృద్ధుడు బానోత్ బిల్యా నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూల మాల వేసి సంతాపం తెలిపి , నివాలర్పిం చారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్య లను పరామర్శించి ,తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారిని ఓదార్చారు.మృతుడి ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రఘునాథపాలెం మండల అధ్యక్షులు అజ్మీరా వీరూ నాయక్ , ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ , నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు ,సర్పంచులు ధరావత్ రామ అరుణ నాయక్ , గుజారి అమర్ సింగ్ ,మోతీలాల్ ఉప సర్పంచ్ బానోత్ ఈరి,వాకదాని కోటేశ్వరరావు, వార్డు సభ్యులు చందులాల్ తదితరులు పాల్గొన్నారు .కాగా అదే గ్రామంలో మృతి చెందిన బానోత్ పార్వతి భౌతిక కాయాన్ని కూడా సందర్శించి , నివాలర్పించారు.

ఫోన్ లో ఎంపీ నామ పరామర్శ

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఫోన్ లో మృతుడు బిల్యా నాయక్ కుటుంబాన్నిపరామర్శించారు.ఈ సందర్భంగా ఎంపీ నామ ఫోన్ లో కుటుంబ సభ్యులతో మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడికి సంతాపం తెలిపి, నివాలర్పిం చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు ఎంపీ నామ నాగేశ్వరరావు.

మేడారంకు పోటెత్తిన జనం

క్యూ కడుతున్న సందర్శకులు

టి మీడియా, జనవరి 28, తాడ్వాయి: మేడారానికి సందర్శకులు పోటెత్తారు. భక్తజనసంద్రమైంది. సమ్మక్క సారలమ్మల దర్శనానికి సుమారు నెలరోజుల ముందు నుండే ముందస్తుగానే వనదేవతల దర్శనాలు పెరిగాయి. ఆదివారం కావడంతో రాష్ట్రంలోని వివి ధ ప్రాంతాల నుంచి నుంచి సుమారు లక్షకు పైగా మంది మేడారానికి తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వనదేవతల గద్దెల వద్ద నిలువెత్తు బంగారం సమర్పించి తనివితీరా మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో భక్తుల తాకిడితో మేడారం హోరెత్తింది. రద్దీ పెరగడంతో అధికారులు సమ్మక్క ప్రధాన ద్వారం మూసివేశారు. క్యూలైన్ల ద్వారా గద్దెల వద్దకు పంపించారు. అలాగే, కొద్దిసేపు సమ్మక్క, సారలమ్మ గద్దెలపైకి అనుమతించలేదు. దీంతో భక్తులు గ్రిల్స్ బయట నుంచి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. కొద్ది గంటల తర్వాత క్రమపద్ధతిలో గద్దెలపైకి పంపించారు. ఈఓ రాజేంద్రం భక్తుల రద్దీని పర్యవేక్షించారు. పోలీసులు గద్దెల వద్ద భక్తుల రద్దీ నియంత్రణకు శ్రమించాల్సి వచ్చింది.

వనమంత జనం..

మేడారం జాతరకు ఇంకా సుమారు 24 రోజుల సమయం ఉంది. అయినా నెల రోజుల ముందు నుండే ముందస్తుగానే సందర్శకుల తాకిడి పెరిగింది. ఆదివారం భక్తుల రద్దీతో మేడారంలో పండుగ వాతావరణం కనిపించింది. మొక్కులు అనంతరం భక్తులు జాతర పరిసర ప్రాంతాల్లో విడిది చేశారు. జంపన్నవాగు నుంచి మొదలు.. నార్లాపూర్, చింతల్, వెంగ్లాపూర్ వరకు సుమారు పది కిలోమీటర్లు, మేడారం ఆర్టీసీ బస్టాండ్ నుంచి తాడ్వాయికి వచ్చే దారిలో ఐదు కిలోమీటర్ల మేర అడవిలో చెట్ల కింద వంటావార్పు చేసుకుని సహంపక్తి భోజనాలు చేశారు.

వాహనాలు భారీ గా ట్రాఫిక్ జామ్.. క్లియర్

మేడారం దారులన్నీ వాహనాలతో బారులుదీరి కనిపించాయి. పస్రా నుంచి మేడారానికి, కాటారం మీదుగా కాల్వపల్లి నుంచి మేడారానికి ప్రైవేటు వాహనాల్లో భక్తులు తరలివచ్చారు. ఒక్కసారిగా వాహనాల తాకిడి పెరగడంతో నార్లాపూర్ నుంచి జంపన్నవాగు వరకు, జంపన్నవాగు నుంచి మేడారం నీడ చెట్ల వరకు వాహనాలతో ట్రాఫిక్ జామ్ అయింది. తాడ్వాయి నుండి మేడారం కు గుడ్డేలుగుల బండ నుండి సుమారు 6 కిలోమీటర్ల వరకు భారీగా వాహనాలు ట్రాఫిక్ జామ్ ఏర్పడ్డాయి. సందర్శకులు రెండు గంటల పాటు చాలా ఇబ్బందులు పడ్డారు. పోలీసులు ట్రాఫిక్ జామ్ క్లియర్ చేసి వాహనాలను దారి మళ్లించారు. ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు శ్రమించి ట్రాఫిక్‌ను క్లియర్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. జంపన్నవాగు, మేడారం, చిలకలగుట్టు, రెడ్డిగూడెం, ఆర్టీసీ బస్టాండ్ నుంచి తాడ్వాయి ఆరు ఏడు కిలోమీటర్ల వరకు వాహనాలు రోడ్ల వెంట బారులు దీరాయి.

సమాజాన్ని మార్చగలిగే శక్తి సాహిత్యానికుంది

టి మీడియా, జనవరి 28,ఖమ్మం: సమాజాన్ని మార్చగలిచే శక్తి సాహిత్యానికుందని ప్రముఖ సాహితీ సంస్థ అ క్షరాల తోవ ఆరో వార్షికోత్సవ సభలో పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం అక్షరాల తోవ సాహిత్య సంస్థ ఆరో వార్షికోత్సవ సభ నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన కథలు, కవితలతో ప్రచురించిన వార్షికోత్సవ సంచికను ప్రముఖ కవి, విద్యావేత్త

మువ్వా శ్రీనివాసరావు, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) ఆవిష్కరించారు. అనంతరం మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ కష్టజీవికి ఇరువైపులా ఉండేవాడే కవి అని అన్నారు. నిత్యం సమాజంలో జరుగుతున్న సంఘటనలను సాహిత్యం ద్వారా వివరిస్తూ అందరినీ చైతన్యపరచాలన్నారు. ఆరేళ్లుగా సాహిత్యంలో విశేషకృషి గావిస్తున్న అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్‌ను అభినందించారు. మరో అతిథి యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) మాట్లాడుతూ తనకు సాహిత్యంలో ప్రవేశం లేదని, అభిరుచి ఉందని, సాహిత్యాన్ని ప్రోత్సహించే వారంటే ఇష్టమని, అందుకు తాను ఇతోధికంగా సాయం చేస్తుంటానని అన్నారు. అనంతరం కథా విజేతలు బి.కళాగోపాల్(నిజామాబాద్), బివి శివప్రసాద్ (విజయవాడ), పొత్తూరి సీతారామరాజు(కాకినాడ) అక్షరాలతోవ పురస్కారంతో పాటు నగదు బహుమతులను అందచేశారు. కంచర్ల శ్రీనివాస్(ఖమ్మం)కు ప్రోత్సాహక బహుమతిని అం దచేశారు.కవితా విజేతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి, వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద, ప్రముఖ కవులు రౌతు రవి, లెనిన్ శ్రీనివాస్, అ క్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్, కవులు సయ్యద్ షఫీ, కన్నెగంటి వెంకటయ్య, కొమ్మవరపు కృష్ణయ్య, మేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, షుకూర్, తోట సుభాషిణి, ఇబ్రహీం నిర్గుణ్ తదితరులు పాల్గొన్నారు. మొగిలి గుణకర హాస్యవల్లరి, పాగి వెంకన్న, మూసా పాటలు సభికులను అలరించాయి.

రాజకీయాల నుండి తప్పుకుంటున్నా : గల్లా జయదేవ్

టి మీడియా, జనవరి 28, గుంటూరు :

సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడంలేదని టిడిపి గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ప్రకటించారు. తన పని పూర్తిగా నిర్వర్తించలేకపోతున్నాననే భావనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాజకీయాల్లో ఉంటే వివాదాలు వస్తున్నాయని వెల్లడించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలతో ఎదురవుతున్న ఇబ్బందులపై మౌనంగా ఉండలేనని, అందుకే రాజకీయాల నుంచి వైదొలగాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే గల్లా జయదేవ్ తల్లి, మాజీ మంత్రి గల్లా అరుణ కుమార్ కొన్నాళ్ల కిందటే పూర్తిగా రాజకీయాలకు దూరమయ్యారు. అనారోగ్య కారణాలతో ఆమె రాజకీయాల నుంచి తప్పుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్‌లోపనిచేసిన గల్లా కుటుంబం రాష్ట్ర విభజనతో టిడిపిలోకి వచ్చారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి అరుణ, గుంటూరు పార్లమెంటు స్థానం నుంచి గల్లా జయదేవ్‌లు 2014లో పోటీ చేశారు. అరుణ ఓడిపోగా.. జయదేవ్ విజయం దక్కించుకున్నారు. ఆ తర్వాత.. అరుణ రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కానీ, జయదేవ్ 2019లో గుంటూరు నుంచి మరోసారిపోటీ చేసి విజయందక్కించుకున్నారు. అయితే.. రాజకీయాల్లో ఉన్న కారణంగా తన వ్యాపారాలకు ఇబ్బందులు వస్తున్నాయని.. అధికారులు సహకరించడం లేదని.. కొన్నాళ్లుగా ఆయన అసంతృప్తితో ఉన్నారు.

సూర్యాపేటలో ఉద్రిక్తత

- కౌన్సిలర్ల మధ్య తలెత్తిన ఘర్షణ
- 45 వ వార్డు కౌన్సిలర్ ఇంటి ముందు ధర్నా కు దిగిన అసమ్మతి కౌన్సిలర్లు
- ఇంటిపై చెప్పులు, కోడి గుడ్ల తో దాడి,
- పరస్పరం బాహాబాహి కి దిగిన ఇరు వర్గాల కౌన్సిలర్లు
- పోలీసుల ముందే ముష్టి యుద్ధానికి పాల్పడ్డ కౌన్సిలర్ లు

టి మీడియా, జనవరి 28, సూర్యాపేట:అవిశ్వాసానికి మద్దతుగా ఉన్న కౌన్సిలర్లు వ్యతిరేకించిన కౌన్సిలర్స్ మధ్యన జరిగిన పరస్పర దాడులు, తోపులాటలు తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులకు దారితీశాయి. దాదాపుగా రెండు గంటలకు పైగా ఇరు వర్గాల మధ్య బాహాబాహి చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్, బి.ఆర్.యస్ పార్టీలకు చెందిన నాయకులు, కౌన్సిలర్లు అక్కడికి చేరుకోవడంతో పరిస్థితులు మరింత వేడెక్కాయి.ఈ క్రమంలో పోలీసులకు వారిని కంట్రోల్ చేయడం పెన్ సవాల్ గా మారింది.ఆదివారం మధ్యాహ్నం స్థానిక 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ నివాసం ఎదుట జరిగిన సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి%శా%. మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ,వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ లపై అవిశ్వాసా తీర్మానంపై తిరుగుబాటు కౌన్సిలర్లు 16 మందితో పాటు కాంగ్రెస్, బీజేపీ, బిఎస్పి లకు చెందిన 16 మందితో కలిపి 32 మంది సంతకం పెట్టి కలెక్టర్ కు నోటీస్ ఇవ్వడం తెల్సిందే.కాగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అవిశ్వాస

తీర్మానానికి దిలిప్ రెడ్డి శిబిరంలో ఉన్న 32 మందిలో 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ చివరి క్షణంలో హ్యాండ్ ఇవ్వడం తో అవిశ్వాసం వీగిపోయిన విషయం తెల్సిందే. ఈ ఎపిసోడ్ తర్వాత అసమ్మతి కౌన్సిలర్లు మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, పావని కృపాకర్ ల పై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెల్సిందే. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం అసమ్మతి కౌన్సిలర్లు మూకుమ్మడిగా పావని నివాసానికి చేరుకున్నారు. నమ్మించి గొంతు కోసిన పావని కృపాకర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు గెట్ తోసుకుని ఇంట్లోకి చొరబడి కోడి గ్రుడ్లు,చెప్పులు,మట్టితో దాడి చేశారు.ఈ సమయంలో కౌన్సిలర్ పావని ఇంట్లో నే వున్నారు. విషయం తెలుసుకున్న డిఎస్పీ నాగేశ్వరరావు, సిఐ రాజశేఖర్ లు సిబ్బంది తో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ క్రమంలో అసమ్మతి కౌన్సిలర్లు నినాదాలు చేస్తూ ఇంటి ముందు ధర్నా చేపట్టారు.ఇదే సందర్భంగా పావని కి మద్దతు గా చైర్ పర్సన్ అన్నపూర్ణ తో పాటు వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, బి.ఆర్.యస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు అక్కడి కి చేరుకున్నారు. వారి రాకతో అసమ్మతి కౌన్సిలర్ల ఆందోళన పెరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు కూడా ఇక్కడి కి చేరుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది.దీంతో కోపోద్రిక్తులై పరస్పరం ఇరు వర్గాల కౌన్సిలర్లు దాడి చేసుకోవడంతో రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితులు చక్కదిద్ది ఇరువర్గాలను చెదరగొట్టారు.ఈ సందర్భంగా అసమ్మతి వర్గం చైర్మన్ అభ్యర్థి కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి తలకు స్వల్ప గాయమైంది.చైర్మన్ అన్నపూర్ణ దాడి చేసిందంటూ నిఖిల ఆరోపించారు. దమ్ముంటే ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి దళిత వ్యక్తి కి టిక్కెట్ ఇస్తే తాము గెలిపించుకుంటామని సవాల్ విసిరారు.కాగా గాయపడిన నిఖిల దిలీప్ రెడ్డి ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ మాజీమంత్రి దామోదర్ రెడ్డి ఆమెని పరామర్శించారు. తాను ఉన్నానంటూ ఆమెకు ధైర్యం చెప్పారు.ఇరు వర్గాల ఘర్షణ నేపథ్యంలో బారీగా పోలీసులు మోహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టారు.చైర్మన్ పదవి ఇవ్వనందుకే గైర్హాజరు కావడం జరిగిందని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.అగ్ర వర్ణాలకు కాకుండా బిసి,బహుజనులకు చైర్మన్ పదవి ఇవ్వాలని కోరగా దీన్ని వారు వ్యతిరేకించారని ఆమె ఆరోపించారు. అందుకే మద్దతు ఇవ్వలేదని అన్నారు. అదేవిధంగా ఏ ఒక్కరి దగ్గర ఒక్క రూపాయి తీసుకోలేదని పేర్కొన్నారు.త్వరలోనే బిఎస్పీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతామని ఆమె తెలిపారు.

పంచాయితీల ఎన్నికలను తక్షణమే నిర్వహించాలి

-తమ్మినేని వీరభద్రం

టి మీడియా, జనవరి 28, హైదరాబాద్: రాష్ట్రంలోని గ్రామపంచాయితీలు కాలపరిమితి 2024 జనవరి 31తో పూర్తవుతుందున తక్షణమే ఎన్నికలను నిర్వహించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం పాలక వర్గాలను రద్దు చేసి స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని నిర్ణయించి, కలెక్టర్లకు ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. ప్రజలెన్నుకున్న పాలకవర్గాల స్థానంలో ప్రత్యేక అధికారుల పాలనను సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ వ్యతిరేకిస్తున్నది. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామ పంచాయితీలకు విధిగా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరిపి, ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకవర్గాలను కొనసాగించి, గ్రామ స్వరాజ్యాలుగా తయారు చేయాలి. కానీ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా గ్రామ పంచాయితీలను జేబు సంస్థలుగా వాడుకుంటున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు సార్లు పంచాయితీ ఎన్నికలు జరిపినప్పటికీ, ప్రజాతంత్ర యుతంగా నడపడంలో విఫలం చెందింది. పంచాయితీల సంఖ్యను 12,741కి పెంచినప్పటికీ బడ్జెట్ మాత్రం 2023%--%24 ఆర్థిక సంవత్సరానికి రు.14,369 కోట్లు మాత్రమే కేటాయించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్న నమ్మకంతో సర్పంచ్‌లు సొంత డబ్బుతో గ్రామ పంచాయితీల్లో రహదారులు, స్మశాన వాటికలు, పల్లెవనాలు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు, పారిశుద్ధ్య నిర్వహణకు ట్రాక్టర్ల కొనుగోలు, దాంతో పాటు కనీసం 5%--%8 మంది సిబ్బందిని నియమించి ఆ వ్యయం అంతా భరించారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు, అసలు చెల్లించలేక 28 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 14, 15 ఫైనాన్స్ కమిషన్‌లు ఇచ్చిన నిధులు కూడా గ్రామ పంచాయితీలకు పంపిణీ చేయలేదు. ఆ నిధులను కూడా వక్రమార్గం పట్టించారు.

వామపక్ష ప్రభుత్వాలు గ్రామ పంచాయితీలకు బడ్జెట్‌లో 45శాతం నిధులు కేటాయించి స్వయం పాలన ద్వారా గ్రామాలను అభివృద్ధి చేశారు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామపంచాయితీలకు 29 అంశాలను రాష్ట్రప్రభుత్వం బదిలీ చేయవల్సి వున్నప్పటికీ నేటికీ చేయకపోవడంతో ప్రభుత్వం చేతిలో పంచాయితీలు కీలుబొమ్మలుగా మారాయి. ప్రజలచేత ఎన్నుకోబడ్డ పాలకవర్గాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత రీత్యా వెంటనే ఎన్నికలు నిర్వహించాలి. బాకీలను విడుదల చేయాలి. ప్రభుత్వ ఆధీనంలో వున్న గ్రామాభివృద్ధి అంశాలను పంచాయితీలకు బదిలీ చేయాలి. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ నిధులను కూడా నేరుగా పంచాయితీలకు విడుదల చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు

-సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

టి మీడియా, జనవరి 28, తిరుమలగిరి:త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగనన నిర్వహిస్తామని రాష్ట్ర సచివాలయంలో జరిగిన బిసి, సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవాడాని స్వాగతిస్తున్నామని బీసీ కులగనన పై ప్రభుత్వం జాప్యం చేయకుండా వచ్చే లోక్సభ ఎన్నికల్లోపే కులగనన పూర్తి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఆదివారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు ఇంటిలో జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోను మరియు బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం త్వరలోనే రాష్ట్రంలో బీసీ కులగనన చేపడుతామని ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు.బీసీ కుల గణన ను వెంటనే ప్రారంభించాలంటే బీసీ క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి క్యాబినెట్ లొ నిర్ణయం తీసుకొని అవసరమైతే మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి బీసీ కమిషన్ ద్వారా బీసీ కులగణను ఈ లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపునే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాలని కులగలనను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జాజుల విజ్ఞప్తి చేశారు.బీసీ కుల గణనను చేపట్టాలని ఇప్పటికే తాము ఈనెల 13వ తేదీన ఢిల్లీలో రాహుల్ గాంధీతో సమావేశమై ఈ విషయంపై విజ్ఞప్తి చేశామని, అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రెండు మార్లు స్వయంగా కలిసి బీసీ కులగనన చేయాల్సిన ఆవశ్యకతపై చర్చించామని ఆయన తెలిపారు. దాని పర్యవసానంగా ఆదివారం బీసీ కులగనను చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామం అన్నారు.ఇప్పటికే దేశంలో బిహార్ రాష్ట్రంలో కులగనను పూర్తి చేశారని,ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రస్తుతం బీసీ కులగనణ కొనసాగుతుందని, మూడవ రాష్ట్రంగా తెలంగాణలోనూ బీసీ కులగనన చేపట్టడం మంచి విషయం అన్నారు. కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు ,బీసీ నాయకులు కొత్త గట్టు మల్లయ్య , జాజుల లింగం, కాసాని శ్యామ్ యాదవ్,వంగరి బ్రహ్మం, అంబటి మహేష్ గౌడ్, తాళ్లపల్లి లింగయ్య గౌడ్, బత్తిని రాజు గౌడ్, శీలం ఉపేందర్ గౌడ్, ముద్దంగుల యాదగిరి,పులిగిల్ల యాదగిరి, మధు యాదవ్, తరుణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంగా 9వ సారి నితీశ్ ప్రమాణం

-8 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.

టి మీడియా, జనవరి 28,బిహార్ : లో ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరింది. బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ తొమ్మిదోసారి ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. నితీశ్ సహా 8 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. మంత్రులుగా బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి(డిప్యూటీ సీఎం), విజయకుమార్ సిన్హా(డిప్యూటీ సీఎం), డా.ప్రేమ్ కుమార్(మంత్రి) ప్రమాణ స్వీకారంచేశారు.నితీశ్ కుమార్ 2022లో బీజేపీకి దూరం జరిగి ఆర్జేడీ, కాంగ్రెస్ సహకారంతో బిహార్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత బీజేపీ వ్యతిరేక రాజకీయాల్లో చురుగ్గానే పాల్గొన్నారు. కాంగ్రెస్‌తో సత్సంబంధాలు కొనసాగించారు. ఇండియా కూటమిలోనూ కీలకపాత్ర పోషించారు. అయితే.. ఇటీవల జరిగిన ఇండియా సమావేశంలో కూటమి కన్వీనర్‌గా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేరును ప్రతిపాదించడం నితీశ్‌కు కోపం తెప్పించింది.ఇది కొనసాగుతుండగానే కన్వీనర్‌గా ఉండేందుకు ఖర్గే నిరాకరించడంతో కూటమి కన్వీనర్‌గా సీతారామ్ ఏచూరీ నితీశ్‌కుమార్ పేరును ప్రతిపాదించారు. లాలూ, శరద్ పవార్ వంటి నేతలంతా ఈ ప్రతిపాదనపై సానుకూలంగా ఉండగా రాహుల్ గాంధీ మాత్రం మమతాబెనర్జీ పేరు ప్రకటించారు. కూటమి కన్వీనర్‌గా తనను కాదని మమత పేరు ప్రకటించడం నితీశ్‌కు మరింత కోపం తెప్పించింది. అలాగే బీహార్‌లో సీట్ల సర్దుబాటు విషయంలో కాంగ్రెస్ ఇప్పటి వరకు స్పందించలేదు. ఇది కూడా నితీశ్ ఆగ్రహానికి ఓ కారణమైంది. ఈ క్రమంలోనే రాహుల్‌గాంధీ బీహార్‌లో చేపట్టనున్న న్యాయ్ యాత్రకు హాజరుకానని ప్రకటించారు నితీశ్. దీంతో జేడీయూ ఇండియా కూటమి నుంచి తప్పుకుంటుందన్న వార్తలకు బలం చేకూరింది.మరోవైపు.. లాలూప్రసాద్ నేతృత్వంలోని ఆర్జేడీపైనా కొంతకాలంగా నితీశ్ అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. జేడీయూలోని మంత్రులను ఆర్జేడీ నేతలు విమర్శించడం, ఆర్జేడీకి చెందిన పలువురు మంత్రులు ముఖ్యమంత్రికి సమాచారం ఇవ్వకుండానే పలు నిర్ణయాలు తీసుకోవడంపై నితీశ్ ఆగ్రహంతో ఉన్నారు. దీనికితోడు.. జేడీయూకు తక్కువ సీట్లు ఉన్నాయని..అందుకే నితీశ్ తప్పుకొని.. తేజస్వి యాదవ్‌కు సీఎం పదవి అప్పగించాలని ఆర్జేడీ నేతలు వ్యాఖ్యానించడం ప్రారంభించారు. ఇది నితీశ్‌ను ఆలోచనలో పడేసిందని జేడీయూ నేతలు చెబుతున్నారు.

ఆయనకు కూటమిలు మారడం ఒక ఆట

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

టి మీడియా, జనవరి 28, పాట్నా:

బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ రాజీనామాపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఘాటుగా స్పందించారు. కలబురిగిలో ఆయన ఆదివారం మాట్లాడుతూ.. దేశంలో ఆయా రామ్, గయా రామ్ లాంటి రాజకీయ నేతలు ఎక్కువైపోయారని పరోక్షంగా నితీశ్‌ని ఉద్దేశించి అన్నారు. కొందరికి పార్టీలు , కూటమి నుంచి జంప్ చేయడాలు ఒక ఆట అని పరుషంగా మాట్లాడారు. "మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్, డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ నాతో నితీశ్ వెళ్లిపోతున్నారని చెప్పారు. ఈ విషయం మాకు ముందే తెలుసు. ఇండియా కూటమికి అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ విషయాన్ని బయటకి చెప్పలేదు. అలా చెబితే ప్రత్యర్థులు ప్రజల్లోకి తప్పుడు సంకేతాన్ని పంపుతారు' అని ఖర్గే అన్నారు. కాగా, జనతాదళ్ (యునైటెడ్) జాతీయ అధ్యక్షుడు, సీఎం నితీశ్ కుమార్ రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు తన రాజీనామాను అందజేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం పట్నాలోని పార్టీ కార్యాలయంలో జరుగుతోంది. జేడీయూ.. బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ విషయంలో బిజెపి ఎమ్మెల్యేలతో చర్చించేందుకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పాట్నా చేరుకున్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలి

-,యూనియన్లను అనుమతించాలి

-ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నేతలు గడ్డం లింగమూర్తి,ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు

టి మీడియా, జనవరి 28, ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీని నూతన ప్రభుత్వం అమలు చేయాలని,